# గొల్ల మారనపల్లిలో రెవిన్యూ అధికారులు విచారణ



విచారణ చేస్తున్న దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండల పరిధిలో గొల్ల మారనపల్లి గ్రామానికి చెందిన గోపాల, భాగ్యమ్మల కుమార్తె నిశ్చిత. జి పేరుకు బదులు ఆధార్ కార్డులో దివ్యగా నమోదు కావడంతో పేరు మార్పు కోసం తహసిల్దార్ కు వినతి సమర్పించడం జరిగిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీనిపై స్థానిక గ్రామ రెవిన్యూ అధికారి మహేంద్ర గొల్లమారనపల్లిగ్రామంలో గోపాల ఇంటి వద్ద శనివారం విచారణ చేసి గ్రామ ప్రజల నుండి కూడా వివరాలు సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. గోపాల, భాగ్యమ్మల కుమార్తె నిశ్చిత పాఠశాల రికార్డులను, ప్రస్తుతం దివ్య అను పేరు మీద ఉన్న ఆధార్ కార్డును కూడాపరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆధార్ కార్డులో ఉన్న దివ్య అను పేరు కు బదులుగా పాఠశాల రికార్డు ఆధారంగా ఉన్న నిశ్చిత. జి అను పేరు నమోదుకు ఎలాంటి ఇబ్బందులు లేవని గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ ప్రజల సమక్షంలో విచారణ చేసి, స్టేట్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ డీలర్ రంగనాథ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు హ్యాపీ సండే కార్యక్రమం

**ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య (ఫైల్ ఫోటో )

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీలో హ్యాపి సండే కార్యక్రమాన్ని నేడు ఆదివారం నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో ఐదవ సచివాలయం శివానగర్ లోని పార్క్ వద్ద ఉదయం 7గంటల నుండి 10గంటలు యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది హాజరు కావాలన్నారు.

# ఉరవకొండలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### చెత్త రహిత ప్రాంతాల ప్రకటన థీమ్‌తో నిర్వహణ

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం దృశ్యం

ఉరవకొండ పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. చెత్త రహిత ప్రాంతాల ప్రకటన థీమ్ తో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక మేజరు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై టవర్ క్లాక్ కూడలికి చేరుకొని అక్కడ అధికారులు సిబ్బంది ప్రజలతో ఎంఈఓ ఈశ్వరప్ప ప్రతిజ్ఞ చేయించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సతీష్ బాబు మాట్లాడుతూ మార్కెట్లు, బస్టాండు, రవాణా కేంద్రములు , దేవాలయాలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో చెత్త వేయరాదని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా విభజించి క్లాప్ మిత్రాలకు ఇవ్వాలని సూచించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఉరవకొండ మేజరు పంచాయతీలో ప్రతి ఒక్కరు ఇంటి పన్ను కట్టి గ్రామ పంచాయతీకు ఆదాయం చేకుర్చాలని అప్పుడే మన ఉరవకొండను స్వచ్ఛ ఉరవకొండగా చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్ గౌడ్, గ్రామ పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, మహేష్, రామాంజినేయులు, ఎలక్ట్రీషియన్ గోపాల్, హరిత రాబారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిత రాయబారులకు ఆన్లైన్ లో బీమా చేయించారు. వివిధ కారణాలతో హరిత రాయబారులు ఎవరైనా మరణిస్తే 5,00,000 ప్రమాద బీమా అందుతుందని వారు వివరించారు.

# ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలి



మాతృభాష దినోత్సవంలో పాల్గొన్న హెచ్ఎం జయంతి, ఉపాధ్యాయురాళ్లు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



నల్లబల్లపై తెలుగు తల్లి చిత్రపటాన్ని గీస్తున్న విద్యార్థినీ శాస్విత

మాతృభాష గొప్పదనాన్ని, ఔన్నత్యాన్ని తెలుసుకుని ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలని విద్యార్థినీలకు బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి సూచించారు.. శనివారం బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి హెచ్ఎం జయంతి అధ్యక్షత వహించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని వివరించారు. ఇదే రోజు నో బ్యాగ్ డే కూడా కలిసి వచ్చిందని వివరించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్. గజ్జల నిర్మల మాట్లాడుతూ మన భాష అయిన తెలుగును చదవడంలో, రాయడంలో అక్షర దోషాలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులందరూ మాతృభాష అయిన తెలుగును అందంగా రాయడం మెరుగుపర్చుకోవాలని, అక్షరాలను నీటిగా రాయాలని భాషలో మరింతగా రాణించాలని కోరారు. అనంతరం విద్యార్థినీలు తెలుగులో కవితలు, సామెతలు, పద్యాలు, పాటలు, నాటికలు, కీర్తనలు ఆలపించి అందరిని అలరించారు. పదవ తరగతి విద్యార్థినీ ఖాస్విత తెలుగు తల్లి చిత్రపటాన్ని నల్లబల్లపై గీసిని బొమ్మ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. సాంస్కృతికి కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి ప్రధానోపాధ్యాయురాలు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్ల డబేర శీరీన్, కల్పన, సావిత్రీదేవి, చంద్రకళ, విజయలక్ష్మి, సుమలత, షాహీన, శరణ్య, షమీంతాజ్ గౌసియా. లక్ష్మీప్రసన్న, మేఘన తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో దళితులందరూ గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం దామోదరం సంజీవయ్య. ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**




మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజు

మడకశిర పట్టణంలోని సదాశివపురం నగర్‌లో శనివారం వాడులో ఉన్నటువంటి మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు రాధమ్మ ,మహిళలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు ,నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దళితులందరూ గర్వించదగ్గ వ్యక్తి మహోన్నతమైన వ్యక్తి నిజాయితీకి మారుపేరు తాను సీఎం ఉమ్మడి రాష్ట్రానికి సీఎం అయిన తన కుటుంబం పేదరికంలో ఉన్న విలువలను ఎక్కడ వదులుకోకుండా నిజాయితీ మార్గాన్ని ఎంచుకున్న వ్యక్తి నీతి నియమంతో పరిపాలించినటువంటి ఒక సంఘం సంస్కర్త మాజీ సీఎం దామోదరం సంజీవయ్య అంటూ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిడిపి బోర్డ్ మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కొనియాడారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. కౌన్సిలర్లు ఉమాశంకర్. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. పట్టణ అధ్యక్షుడు నాగరాజు. మాజీ సర్పంచ్ చంద్రప్ప. నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఆర్‌డిటి. శ్రీలక్ష్మీసౌభాగ్య మహిళా కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవం..

### మహిళ అభ్యున్నతకే ఈ కోపరేటివ్ సొసైటీ
### ఈ సొసైటీకి మహిళలే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు
### విశాల ఫెర్రర్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ ఆర్డిటి.



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న విశాల ఫెర్రర్

**కొత్తచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మహిళలు తమ దగ్గర ఉన్న అమౌంట్ ను పొదుపు చేసుకోవడం వల్ల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడం కోసం శ్రీలక్ష్మి సౌభాగ్య మహిళ కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ఎంతో దోహదపడుతుందని విశాలా ఫెర్రర్ ఉమెన్ ఆర్డిటి పేర్కొన్నారు.శనివారం శ్రీలక్ష్మి సౌభాగ్య మహిళా కోపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం కొత్తచెరువు ఆర్డిటి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మండలాలకు చెందిన దాదాపు 700 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాలా ఫెర్రర్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ ఆర్డిటి విచ్చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తచెరువు పుట్టపర్తి బుక్కపట్నం మండలాలకి సంబంధించిన మహిళా సంఘ సభ్యులు అందరూ కలిసి మహిళలే ముందుకు వచ్చి కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందనీయం అన్నారు ఈ కోపరేటివ్ సొసైటీ ద్వారా లోన్లు తీసుకోవడం, వచ్చిన ఆదాయాన్ని షేర్స్ రూపంలో మహిళలు తీసుకోవడం తర్వాత జమ చేయడం ఖాతాలో నిల్వ ఉంచడం జరుగుతుందన్నారు మహిళా మహిళా కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు కు యజమానులుగా మహిళలే ఉంటున్నారు. సొసైటీ ఏర్పాటు చేసుకోవడం, ఆర్థికంగా సామాజికంగా మహిళలు చైతన్యవంతులు కావాలని విశాల ఫెర్రర్ గారు తెలియజేశారు. మహిళలే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా ఉండి సొసైటీ బ్యాంకు ను నడపడం జరుగుతుంది. మహిళలకు ఇదొక సదా అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ వై డి టి చైర్మన్ సాగర్ మూర్తి, డబ్ల్యూ డిటి డైరెక్టర్ శాంతమ్మ, రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, ఏరియా టీం లీడర్ సంజీవరెడ్డి, మరియు ఆర్ డి టి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నన్ను చంపేందుకు భర్త, అతని స్నేహితుడు కుట్ర చేస్తున్నారు....!

### నాకు న్యాయం చేయాలంటూ బాధితురాలి ఆవేదన...!

**ధర్మవరం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త**



భర్త ఫోటోను చూపుతున్న భార్యతులసీ

తన భర్తకు తనకు పెళ్లయి 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు సంసార సుఖం లేకపోగా తన భర్త మరో వ్యక్తితో అనైతిక సంబంధం కలిగి ఉన్నాడని ధర్మవరం పట్టణంలో శనివారం ఓ భాధితురాలు తులసి విలేఖరుల సమావేశంలో వెల్లడించింది.తన భర్త నపుంసకుడని అతని స్నేహితునితో లైంగిక సంబంధాలున్నాయని ఈ విషయాన్ని బయటపెడతానన్న భయంతో తనను చంపాలని కుట్రపన్నుతున్నారని వాపోయింది. తనకు రాంనగర్ కు చెందిన లైన్ మెన్ దాశరథికి 13 ఏళ్లక్రితం వివాహమైందని . వివాహం అయినప్పటి నుంచి భర్త ప్రవర్తనలో తేడా కనిపిం చేదని.కాని తను అంతగా పట్టించుకోలేదని, ఐదేళ్ల తనకు అనుమానం రాకుండా ఉండేవాడని.రాత్రిపూట నేనునిద్రపోయిన తరువాత బీరువాలో తన బంగారు నగలను తీసుకుని భర్త దాశరథి మెడలో వేసుకుని చీరకట్టుకుని ఆనందపడేవాడని.అయితే తన భర్త, మరో లైన్ మెన్ మన్సూర్లు మంచి మిత్రులన్నారు. అయితేరాత్రి అయ్యాక తనభర్త మన్సూర్ ను ఇంటికి పిలుపించుకునేవాడని. మా ఇంటిలోని ఓ గదిలో ఇద్దరుపడుకునేవారని. ఒకరోజు వారిద్దరు ఇంటిలో బట్టలు లేకుండా పడుకునే దృశ్యాన్ని చూశానని బాధితురాలు తులసి మీడియాకు తెలిపారు.వీరిద్దరు కలిసి తాను అడ్డంగాఉన్నానని చంపాలనికుట్రపన్నారని ఆవేదన వ్యక్తంచేసింది. ఎస్పీ సతీశ్ కుమార్ కు పిర్యాదుచేయగా ఎస్పీ సార్ ధర్మవరం టూటౌన్ పోలీసు స్టేషనుకు పంపించారని. సీఐరెడ్డప్ప వారిద్దరిని స్టేషన్ కు పిలిపించి మందలించాడన్నారు. అయినా కూడా తనభర్త, అతని స్నేహితుడు మన్సూర్ల వల్లనాకు ప్రాణహాని ఉందని తనకు న్యాయంచేయాలని బాధితురాలు తులసి మీడియా ద్వారా పోలీసులను కోరింది.

# పేదల కష్టాలకు చంద్రబాబు చలిస్తారు

### - 104 మంది లబ్దిదారులకు 75.72లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**అగళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



చెక్కులను పంపిణీ చేస్తున్న జడ్పిటిసి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం పేదల కష్టాలకు చలిస్తుందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. నియోజకవర్గంలో 104 మంది వైద్యం చేయించుకున్న పేదలకు ఆసుపత్రిలో చేసిన ఖర్చులను సీఎం ఆర్థిక సహాయ నిధి నుంచి 75.72 లక్షలను ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పంపిణీ చేశారని, అగళి మండలంలో 15.50 లక్షల లబ్ది చేకూరిందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత మొత్తంలో ఆర్థిక సాయం అందించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, నాయకులు నరసింహప్ప, రమేష్, జయరామ్, గురునాథ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం



సమావేశానికి హాజరైన బిజెపి శ్రేణులు

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;**

శ్రీ సత్యసాయి జిల్లా లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం పుట్టపర్తిలో ని ఎస్ ఆర్ ఎఫ్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు.శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు శ్రీ కాపు రామచందర్ రెడ్డి విచ్చేసి మార్గదర్శకం చేసారు. ప్రశిక్షణ కార్యక్రమం జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్ కో కన్వీనర్ కాశెట్టి రామ్మోహన్ భారతి , శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర్ దేవేంద్ర ,తలమర్ల హరికృష్ణ బీజేపీ మైనారిటీ ఎస్టీ మోర్చాల ప్రధాన కార్యదర్శిలు ,అన్ని మోర్చాలా అధ్యక్షులు , మండల అధ్యక్షులు , మండల ప్రశిక్షణ కమిటీ సభ్యులు,బీజేపీ సీనియర్ నాయకులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మండలాల వారిగా ప్రశిక్షణ కార్యక్రమాలు మార్చ్ 7 నుండి ఏప్రిల్ 14 లోపు పూర్తి చేయాలని ఇందులో ప్రతి బిజెపి కార్యకర్త తప్పకుండా పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని మండలాల అధ్యక్షులు మరియు మండల శక్తి కేంద్ర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో జనసేన సభ్యత్వ నమోదు

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న పత్తి చంద్రశేఖర్

క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో నిర్వహిస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లో ని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన సభ్యత్వ నమోదు పెంపు, పార్టీ పటిష్టత, పార్టీ క్షేత్రస్థాయిలోకి ఏ విధంగా తీసుకెళ్లాలి,జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి ఎలా తీసుకెళ్లాలి తదితర కార్యాచరణను ఆయన పార్టీ శ్రేణులకు వివరించారు. అదేవిధంగా ఈసారి జనసేన పార్టీ సభ్యత్వ రుసుమును 400 కు కుదించడం జరిగిందని, క్రియాశీలక కార్యకర్తలు పార్టీ నాయకులు ప్రజల్లో విస్తృతంగా తిరిగి ప్రజలు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకొని విధంగా కృషి చేయాలన్నారు. తద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందితే ఐదు లక్షల బీమా, గాయపడితే ఆస్పత్రి ఖర్చులకు 50,000 పార్టీ ద్వారా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల జనసేన అధ్యక్షులు నాయకులు పుట్టపర్తి క్రియాశీలక కార్యకర్తలు క్రియ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మెన్‌లు, ఏడి ఉద్యోగులపై ఎమ్మెల్యే చివాట్లు

### వార్త కథనానికి స్పందించిన ఎమ్మెల్యే

వార్త ప్రభావం

**అగళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

చేయి తడపనిదే రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు రావే అనే శీర్షికన వార్త దిన పత్రికలో వెలువడిన కథానికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు స్పందించారు. నియో జకవర్గంలోని ట్రాన్స్‌కో ఏఈలను, ఏడి, విద్యుత్ ఉద్యోగులను క్యాంపు కార్యాలయానికి పిలిపించి చివాట్లు పెట్టారు. రైతులు ఆరుకాలం కష్టపడి పంటలు పండించుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, రైతుల కష్టాన్ని గుర్తుంచుకుని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను నియోజకవర్గానికి అందించారని, ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు హార్స్‌పవర్‌కు 1250 రూపాయలు డిడిలు కట్టించుకుని ఎన్ని హార్స్ పవర్‌లు అయితే అన్ని హార్స్‌పవర్‌లకు 1250 ప్రకారం డబ్బులు కట్టించుకుని ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలని, కానీ అందుకు విరుద్దంగా ఏఈలు, లైన్‌మెన్‌లు, ఏడి రైతుల వద్ద నుంచి ఇబ్బడి మ ఉబ్బిరిడిగా 50వేలు, 70వేలు, లక్ష వరకు అందిన కాడికి దోచుకుంటున్న విషయాన్ని వార్త దిన పత్రికలో ప్రచురించారు. అందుకు స్పందించి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విద్యుత్ ఉద్యోగులపై చివాట్లు వేశారు. ముందే కరువుతో అల్లాడుతున్న రైతులకు సేవ చేయాల్సిందిపోయి వేలల్లో లక్షల్లో జీతాలు తీసుకోవడమే కాకుండా లంచాల రూపంలో ఇలా రైతులను పీడించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రనభుత్వం రైతుల కోసం ఎన్నో సేవలు అందిస్తున్నా ట్రాన్స్‌కో ఉద్యోగులు ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లను సరఫరా చేస్తుంటే ఇలా రైతులను వేదించడంపై ఎమ్మెల్యే అగ్గిమీద గుగ్గిలమయ్యారు. రైతులకు సేవ చేయకుంటే ఇలా అవినీతికి పాల్పడితే రాబోవు రోజుల్లో శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మానవతా దృక్పథంతో ఆలోచించి రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు విద్యుత్ సేవలు అందించాలని, ఇలా లంచాల పేరుతో రైతులు పీల్చి పిప్పి చేస్తే సహించేది లేదని, ఎవరినీ ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఘాటుగా విద్యుత్ ఉద్యోగులను హెచ్చరించారు.

# పంచాయితీ సొంత ఆదాయ వనరులపై శిక్షణ



శిక్షణ ఇస్తున్న డిప్యూటీ ఎంపిడిఓ

**రామగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండలంలోని పంచాయితీ కార్యదర్శిలు, డిజిటల్ అసిస్టెంట్‌లకు పంచాయితీ సొంత ఆధాయ వనరులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం రామగిరి ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. శిక్షణలో ఎంపిడిఓ గంగావతి, డిప్యూటీ ఎంపిడిఓలు ప్రవీణ్‌బాబు, సుబ్రహ్మణ్యంలు పంచాయితీకి సొంత ఆధాయాన్ని ఎలా సమకూర్చుకోవాలో అన్న అంశంపై సమగ్రంగా తెలియజేశారు. దుకాణాలు, ఇంటి పన్నులు, నీటి పన్నులతోపాటు గ్రామ కంఠాల్లోని చింతచెట్లు తదితర వాటి నుంచి వచ్చే ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. అంతేకాకుండా చెత్తతో సంపద తయారీ కేంద్రాలను కూడా ఏ విధంగా ఆ ఆదాయం పొందవచ్చునో తెలిపారు. పంచాయితీ అభివృద్దికి అందరితో సమన్వయంతో ముందుకు వెళ్లాలని గ్రామాల అభివృద్ధి జరగాలంటే మనందరం పని చేద్దామన్నారు.

# పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో 25న గడే కల్లులో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలోని ప్రభుత్వ హాస్టల్ లో ఈనెల 25వ తేదీన బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన ఎల్. వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో భారీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి అనుభవజ్ఞులైన కంటి వైద్యనిపుణులు కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారిని ప్రత్యేక వాహనంలో తరలించి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విడపనకల్లు మండలంలోని కంటి సంబంధ రోగాలతో బాధపడుతున్న వారు వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 9666255257 సంప్రదించాలని వివరించారు.

# వైభవంగా లక్ష్మీనరసింహా స్వామి పల్లకీ ఉత్సవం

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పల్లకి ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ పంచమి శనివారం లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో సాయంత్రం శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను కొలువు తీర్చి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన ఆలయం చుట్టూ ఉత్సవం నిర్వహించారు. పల్లకీ ఉత్సవంలో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనేకమంది భక్తులు స్వామి వారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించి, తల నీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# చెత్తరహిత సమాజంలో భాగస్వామ్యం అవుదాం

### - జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర కార్యక్రమాలు

**గోరంట్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిపిఓ

పరిశుభ్రతలో ఆదర్శ రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి అభిప్రాయపడ్డారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గోరంట్ల మేజర్ పంచాయతీ గుమ్మయ్యగారిపల్లిలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించనున్న కార్యక్రమబానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ సమత హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల తహశీల్దార్ మధుసూదన్‌నాయక్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్, పంచాయతీ కార్యదర్శి సంజయ్‌నాయక్, పచ్చ అశోక్, నిమ్మల విద్యాధరణి, వెంకటరాముడు, పసుపులేటి శ్రీనివాసులు, హసేన్‌ఖాన్, వృషభ, ఉమర్‌ఖాన్, నూర్‌మహమ్మద్, రాజారెడ్డి, చాంద్‌బాషా, రఘు, నవీన్, శ్రీశైలం శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ వద్ద ఇసుక డంపింగ్‌పై వివాదం - కేసు నమోదు



సోలార్ ప్లాంట్ వద్ద వివాదం జరుగుతున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండలంలోని బేతాపల్లి గ్రామ సమీపంలో ఉన్న రెన్యూ పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం రాత్రి ఇసుక డంపింగ్ వ్యవహారంలో వివాదం నెలకొని దాడికి దారితీసింది. అర్బన్ సిఐ రామారావు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సదరు ప్లాంట్‌కు మణికంఠ క్రషర్స్ నుండి ఇసుక సరఫరా అయ్యేది. అయితే గత మూడు రోజులుగా ఇసుక సరఫరాలో అవాంతరం నెలకొంది. ఈ నేపథ్యంలో రవి అనే వ్యక్తి రెండు టిప్పర్ల ఇసుకను ప్లాంట్‌కు తరలించాడు. అయితే అక్కడ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఇసుక ధర వ్యవహారంలో వ్యత్యాసం ఉందని తమకు ఇసుక అవసరం లేదని వెనక్కి పంపాడు. ఈ పరిస్థితుల్లో అక్కడ వివాదం నెలకొని ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ సంఘటనలో రవి, నాగేంద్రతో పాటు పలువురు అసిస్టెంట్ మేనేజర్‌తో పాటుగా, సెక్యూరిటీ ఏజెన్సీ కిషోర్, కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ జోయల్ పాల్‌పై వారు దాడికి పాల్పడ్డారని సిఐ వివరించారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామారావు వివరించారు.

# 2వ రోజుకు చేరిన సామూహిక దీక్షలు

**గుంతకల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



దీక్షలో పాల్గొన్న రైతులు, నాయకులు

సాగునీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన సామూహిక దీక్షలు శనివారం 2వ రోజుకు చేరాయి. ఆ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జెడ్పిటిసి కదిరప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పాల మల్లికార్జున మాట్లాడుతూ తాగు, సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు అందించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. త్వరలోనే నీళ్లు అందించి రైతులను ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. దీక్షలకు కాంగ్రెస్, వైఎస్‌ఆర్‌సిపి సంఘీభావం ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. పులగుట్టపల్లి చిన్నతండ, పెద్దతండ గ్రామాల రైతులు దీక్షలో కూర్చున్నారు.

# మహిళ వద్ద బంగారు ఆభరణం చోరీ

**గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

గుత్తి నుండి యాడికి వెళుతున్న ఆర్టీసి బస్సులో సంధ్యారాణి అనే ప్రయాణికురాలి వద్ద నాలుగు తులాల బంగారు ఆభరణం చోరీకి గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం సమీపంలోని తాటిచెర్లకు చెందిన సంధ్యారాణి యాడికి సమీపంలోని చిక్కేపల్లి గ్రామానికి వివాహ నిమిత్తం వెళ్లేందుకు గుత్తికి వచ్చింది. బస్టాండ్ నుండి యాడికి వెళ్లే బస్సు ఎక్కుతుండగా పర్సులో ఉన్న తన లాంగ్ చైన్ చోరీకి గురైనట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించింది. బస్టాండ్‌కు చేరుకున్న ఏఎస్ఐ నూర్‌మహమ్మద్ బస్సులో వున్న ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఆభరణం ఆచూకీ లభించలేదు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద శనివారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, సిఐటియు మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు జమ చేయాలని, నూతన కౌలు చట్టం చేయాలని ఎటువంటి షరతులు లేకుండా పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు, పురుగు మందులు ఇవ్వాలని, కౌలు రైతులు పండించిన పంటలను కౌలు రైతు పేరున కొనుగోలు చేసి వారి పేరున నగదు జమ చేయాలని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు గ్రామ పంచనామ ఆధారంగా ప్రతి కౌలు రైతు కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు ఈ నెల 23,24 తేదీల్లో జరుగనున్న 36 గంటల కౌలు రైతుల నిరసన దీక్షలు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు సుధీర్‌రెడ్డి, సుంకన్న, మస్తాన్, హోటల్ సూరి, బందర్లపల్లి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ క్రికెట్ లీగ్‌లో ఛాంపియన్స్‌గా నిలిచిన తాడిపత్రి ఆర్డీటి జట్టు




ఛాంపియన్స్‌గా నిలిచిన జట్టు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డీటి క్రికెట్ స్టేడియంలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో తాడిపత్రి జట్టు, ఏఎస్‌వి అనంతపురం జట్లు తలపడ్డాయి. మొదట టాస్ గెలిచి తాడిపత్రి జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 40 ఓవర్లు పూర్తయ్యేసరికి 183 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. తాడిపత్రి జట్టులోని బురనుద్దిన్ 47 పరుగులు, గౌతమ్‌రెడ్డి 34 పరుగులు, లోక్‌సాయి 30 పరుగులు సాధించారు. ఏఎస్‌వి అనంతపురం జట్టులోని బౌలర్ లలిత్‌కిషోర్ రెండు వికెట్లు సాధించాడు. తరువాత ఏఎస్‌వి అనంతపురం జట్టు 108 పరుగులకు ఆలౌట్ అయింది, అనంతపురం జట్టులోని గోవర్ధన్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తాడిపత్రి జట్టులోని బౌలర్ గౌతమ్‌రెడ్డి 3 వికెట్లు, ఆదిత్యకుమార్‌రెడ్డి 2 వికెట్లు, గఫర్ 2 వికెట్లు, అభిరామ్ 1 వికెట్ సాధించారు. తాడిపత్రి జట్టు 75 పరుగుల తేడాతో విజయం సాధించింది. తాడిపత్రి జట్టులోని ప్లేయర్స్ టోర్నమెంట్ మొత్తానికి బురానుద్దీన్ 154 పరుగులు సాధించి బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా అవార్డు సాధించాడు. అలాగే శ్రీశాంత్ టోర్నమెంట్ మొత్తానికి 11 వికెట్లు సాధించి బెస్ట్ బౌలర్ అవార్డు, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డు కూడా సాధించాడు. టోర్నమెంట్ మొత్తానికి బెస్ట్ ఫీల్డర్ అవార్డు లోక్‌సాయి సాధించాడు, తాడిపత్రి జట్టు ఛాంపియన్స్‌గా నిలిచినందుకు తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, తాడిపత్రి ఆర్డీటి ఏటిఎల్ లలిత, తాడిపత్రి సీనియర్ క్రీడాకారులు, పిల్లల తల్లిదండ్రులు, తాడిపత్రి ఆర్డీటి క్రికెట్ కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.

## వివాహానికి హాజరైన కేతిరెడ్డి పెద్దారెడ్డి



వివాహ వేడుకలో పాల్గొన్న పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం బోడాయపల్లి గ్రామానికి చెందిన రామన్న గారి రేణుకమ్మ – చిన్న రెడ్డయ్య కుమార్తె రేష్మ, బాలరాజుల వివాహం శనివారం గుత్తి పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోడాయపల్లి ఆర్‌సి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసి బిజెపి గూండాలను కఠినంగా శిక్షించాలి

- రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టిఎస్ అహ్మద్ హుస్సేన్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన బిజెపి గూండాలను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టిఎస్ అహ్మద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయంపై దాడి చేయడంపై అప్రజాస్వామిక చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఢిల్లీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానంపై ప్రజా స్వామ్య బద్దంగ ఆనిర్వహించిన ఆందోళనలను భరించలేక కక్ష సాధింపు చర్యగా బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బిజెపి ప్రభుత్వం దాడులు చేయడం దురదర్శకరమన్నారు. బిజెపి గూండాలపై తక్షణమే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ నాయకులు నచ్చు బాలకృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌గాంధీ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖుదాబక్ష్, షౌకతలిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాటలను కొంతమంది వక్రీకరిస్తున్నారు

- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని మాట్లాడిన మాట వాస్తవమేనని కొంతమంది ఎమ్మెల్యే మాటలను వక్రీకరిస్తున్నారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పులు చేయడం వల్లే ప్రభుత్వం వద్ద డబ్బులు లేకుండా పోయాయన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టులను పెండింగ్ పెట్టి వెళ్లిపోయారన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని అనడం తప్పేమీ కాదన్నారు. 143 కోట్ల బడ్జెట్‌తో తాడిపత్రి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 4 కోట్ల రూపాయల నిధులతో సొంతంగా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, ఏప్రిల్ నెలాఖరులోపు తాడిపత్రి మున్సిపాలిటీకి సోలార్ కరెంటు వస్తుందన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బుర్ర ఉంది కాబట్టే మేము అలా మాట్లాడామన్నారు. మన రాష్ట్రంలో చాలా తక్కువ ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఉందని, తాడిపత్రి మున్సిపాలిటీలో సక్సెస్ ఫుల్‌గా అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్వహిస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటిని శుద్ధిచేసి అర్జాస్ స్టీల్ ప్లాంట్‌కు సరఫరా చేసి విక్రయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆదర్శంగా తీసుకొని మేము ముందుకు వెళుతున్నామని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ఎలా కృషి చేస్తున్నారో తాడిపత్రి అభివృద్ధి కోసం మేము అలా కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

## ఆర్డీటికి మద్దతుగా క్రీడాకారుల నిరసన

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త




నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతపురం జిల్లా ప్రజలకు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటి సంస్థకు మద్దతుగా శనివారం అయాన్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ అకాడమీకి చెందిన తైక్వాండో క్రీడాకారులు వినూత్నంగా స్టంట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు ఆర్డీటి సంస్థ సామాజిక సేవలను కొనియాడుతూ, సంస్థకు మద్దతుగా ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో మాస్టర్ సాయి, క్రీడాకారులు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. ఇలాంటి సేవాసంస్థలకు ఎల్లప్పుడూ ప్రజల మద్దతు అవసరమని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా క్రీడాకారులు తమ సామాజిక బాధ్యతను చాటుతూ ఆర్డీటి సంస్థకు మద్దతు ప్రకటించారు.

## 27న గంగాభవాని దేవస్థానంలో బహిరంగవేలం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



గంగాభవాని అమ్మవారు

తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి గ్రామ సమీపంలో వెలసిన గంగాభవాని దేవస్థానం ఆవరణలో ఈ నెల 27వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19 నుండి (2027 ఉగాది పండుగ వెనుక రోజు వరకు) గంగాభవాని దేవస్థానముకు సంబంధించి టెంకాయలు విక్రయించుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొను హక్కు, వసతిగదులు, సప్లయర్స్ బాడుగకు ఇచ్చుకొను హక్కు, హోటల్ నిర్వహించుకొను హక్కు, ఐస్‌క్రీం, చెరుకు రసం విక్రయించుకొను హక్కు, గాజులు, బొమ్మలు విక్రయించుకొను హక్కుకు సంబంధించి వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో టెంకాయలు విక్రయించుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొను హక్కు, వసతిగదులు, సప్లయర్స్ బాడుగకు ఇచ్చుకొను హక్కు, హోటల్ నిర్వహణ హక్కుకు సంబంధించి 50 వేల రూపాయలు, ఐస్‌క్రీం, చెరుకు రసం, గాజులు, బొమ్మలు విక్రయించుకొను హక్కుకు సంబంధించి 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

## జీవామృతంతో రైతులకు అధిక దిగుబడులు

నల్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జీవామృతంతో విత్తన శుద్ధి చేస్తున్న యూనిట్ ఇంచార్జ్ శ్రీరాములు

కదిరి డివిజన్ సిటీ అండ్ ఐఒ డిపిఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు యన్ ఎఫ్ ఏ దామోదర రెడ్డి సమక్షంలో శనివారం నల్లచెరువు మండల యూనిట్ వెంకటరమణ రైతు పొలంలో 1 ఎకరాల్లో (పి.ఎం.డి.ఎస్) 6 రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘన జీవామృతంతో పాటు విత్తడం జరిగింది. ప్రిమాన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దామోదర రెడ్డి ఈ పద్ధతి గురించి తెలియజేస్తూ అనుములు, కంది,సజ్జ, గోరుచిక్కుడు, ఆముదం పై విత్తనాలతో పాటు 20 రకాలు బయోడైవర్సిటీ విత్తనాలను కలిపి ప్రధాన పొలంలో వెయ్యడం వల్ల వేసవిలో భూమి వేడి తాపాన్ని తట్టుకొని ప్రధాన పంట కావాల్సిన పోషకాలని వీటి ద్వారా రావడంతో పాటు అధిక సాంద్రతతో ఉండడం వల్ల భూమి గుల్లబారడం, అకాల వర్షాలకు నేల పైపొర కోల్పోకుండా ఉండడం నీటిని వడిసి పట్టడం జరుగుతుంది. జీవవైవిధ్యం పెరుగుతుంది,ఈ పద్ధతిని పాటించడం వలన ప్రధాన పంటకు ఖర్చు తగ్గించుకోవచ్చు. నని తెలిపారు ఈ కార్యక్ర మంలో డి టి టిస్ కుమారప్ప, యూనిట్ ఇంచార్జ్ శ్రీరాములు, ఎన్ ఎఫ్ ఐ వెంకటేష్, ఐ సి ఆర్ పి గురు ప్రసాద్, శర్మ నాయక్, ట్రైనింగ్ ఐ సి ఆర్ పి ప్రత్యూష, ఎంఎంఎల్ఎఫ్ వెంకటరమణ, రమణమ్మ, గోవిందు, ఓబులేసు రైతులు పాల్గొన్నారు.

## సర్పంచు చొరవతో నూతన నీటి ట్యాంకు

నల్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైల్వే గేట్ దగ్గర వాటర్ ట్యాంక్ కొద్ది రోజుల నుండి నీటి ట్యాంక్ డ్యామేజ్ కావడంతో ట్యాంకు లోని వృధాగా నీరు పోవడంతో గ్రామస్తులు సర్పంచ్ పంచరత్నమ్మ దృష్టికి తెలియజేయగా వెంటనే స్పందించిన పంచరత్నమ్మ నూతన వాటర్ ట్యాంక్ అమర్చి గ్రామ ప్రజల దాహం తీర్చారు ఈ ఓ ఆర్ డి బాబురావు, సెక్రటరీ లు నరేష్ కుమార్, శ్రీనాథ్ రెడ్డికి, సర్పంచ్‌కు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



నూతన వాటర్ ట్యాంకును అమరుస్తున్న పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్

## కదిరిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను

కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా భాహుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం చెత్తరహిత ప్రాంతాల ప్రకటన, థీమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నరసింహస్వామి ఆలయ వీధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేవాలయాలు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో చెత్త వేయరాదని, చెత్తను తడి-పొడిచెత్తగా విభజించి క్లాప్ మిత్రలకు ఇవ్వాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్ కీబాత్ కార్యక్రమ పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరంభించిన ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ కార్యక్రమం మన్ కీ బాత్ ప్రచారానికి సంబంధించి ముదిగుబ్బలో విస్తృత ప్రచారం ప్రారంభం చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక బిజెపి నాయకులు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం విడుదల చేశారు. బిజెపి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు సోమల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11 గంటలకు హిందీలో ప్రసారమయ్యే మంకీ బాత్ కార్యక్రమం అనంతరం ఉదయం 11:30 గంటలకు తెలుగులో ప్రసారం అవుతుందని తెలిపారు. దేశ ప్రజలతో ప్రధానమంత్రి తన ఆలోచనలు. అభిప్రాయాలు. దేశ అభివృద్ధికి సంబంధించిన అంశాలనుపంచుకునేవేదికగా మనకి బాత్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా చేరువయ్యేలా బిజెపి శ్రేణులు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రత్యక్ష ఏర్పాటు చేసి ప్రజలు సమూహాలుగా కూర్చుని ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు. అభివృద్ధి. కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించే ముఖ్య వేదికగా మంకీ బాత్ నిలుస్తోందన్నారు. పోస్టల్ విడుదల కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కిషన్ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

## పిఎండిఎస్ పై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కదిరి డివిజన్ సిటీ అండ్ ఐఒడిపిఎం లక్ష్మానాయక్ ఆదేశాల మేరకు యన్ఎఫ్ఏ దామోదరరెడ్డి సమక్షంలో అమడగూరు మండలం పెరంవాండ్లపల్లి గ్రామంలో వెంకటరమణ పొలంలో శనివారం పిఎండిఎస్‌పై అవగాహన కల్పించారు. 6 రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘన జీవామృతంతో పాటు విత్తడం జరిగింది. ప్రిమాన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దామోదరరెడ్డి ఈ పద్ధతి గురించి తెలియజేస్తూ అనుములు, కంది, సజ్జ, గోరుచిక్కుడు, ఆముదంపై విత్తనాలతో పాటు 20 రకాలు బయోడైవర్సిటీ విత్తనాలను కలిపి ప్రధాన పొలంలో వెయ్యడం వల్ల వేసవిలో భూమి వేడి తాపాన్ని తట్టుకొని ప్రధాన పంట కావాల్సిన పోషకాలని వీటి ద్వారా రావడంతో పాటు అధిక సాంద్రతతో ఉండడం వల్ల కలుపు నివారణ, భూమి గుల్లబారడం, అకాల వర్షాలకు నేల పైపొర కోల్పోకుండా ఉండడం నీటిని వడిసి పట్టడం జరుగుతుందన్నారు. జీవవైవిధ్యం పెరుగుతుందని, బహు పంటల వల్ల కలుపు శాతం తగ్గుతుందని, నేల గుల్ల బారి వానపాములు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ రాహుల్, ఎల్ 2 సుమతి, ఎఫ్ఎంటి శ్రావణి, ఐసిఆర్‌పిఎస్ అనూష, వెంకటరమణ, రైతులు ఈశ్వరప్ప పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామికి ఆకుపూజలు

అమడగూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న భక్తులు

మండల పరిధిలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి శనివారం కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి జయరామిరెడ్డి కుటుంబ సభ్యులు ఆకు పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం నూతన వస్త్రాలు, వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులకు పంచామృతం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, కళావతి, గీత, భక్తులు పాల్గొన్నారు.

## రుషి స్పృంగమహాముని జ్ఞాపకార్థం అన్నదానం

శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల క్రాస్ వద్ద శనివారంరుషి స్పృంగముని శ్రీ రంగరాయులు జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు రామ్‌చరణ్ యాదవ్ మాట్లాడుతూ.. గత 34 వారాలుగా భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శనివారం బుక్కరాయ సముద్రం మండలంకు చెందిన వెంకటేశ్వరస్వామి దేవరకొండ ధర్మకర్త నవాకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



రుషి స్పృంగమహామునికి పూజలు చేస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

- కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

తలుపుల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని ఈదులకుంట్ల పల్లి గ్రామ పంచాయతీ మంగివాండ్ల పల్లి గ్రామంలో ఖిప్రజా దర్బార్ఖి కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించేందుకు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ఉప కమిషనర్

కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ఆయన నివాసంలో ఆలయ ఉప కమిషనర్ వెండిదండు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 27 నుంచి మార్చి 13 వరకు 15 రోజులపాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగ నున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు



స్వచ్ఛ వ్రతమును ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు అధికారులు.

నల్లచెరువు ఫిబ్రవరి 21 వార్త,

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో అశోక్ రెడ్డి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆధ్వర్యంలో అధికారులతోటి కార్యక్రమానికి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్వీనర్ రాజశేఖర్ బాబు తో పాటు పలువురు టిడిపి నాయకులు విచ్చేశారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి వీధికి పారిశుద్య కార్మికులకు తడి చెత్త పొడి చెత్త లతోపాటు ఇతర చెత్తలను వేరుపరిచేందుకు అనుకూలంగా వాహనాలను పంపిణీ చేయడం జరిగిందని. వీధి బాగుంటే. గ్రామం బాగుంటుందని. గ్రామ అభివృద్ధి జరిగితే. దేశ అభివృద్ధి జరుగుతుందని గొప్ప సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా తహసిల్దార్ రవి నాయక్. ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి,ఎంఈఓ తిరుపాల్ నాయక్. చేతులు మీదుగా స్వచ్ఛ రథమును ప్రారంభించారు. కార్యక్రమంలో ఈ వో ఆర్ డి బాబురావు ఆర్ ఐ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్, హెచ్ ఎం విజయలక్ష్మి, బార్, బషీర్ అహమ్మద్. మాజీ జడ్పిటిసి అబ్దుల్ ఖాదర్. మాజీ ఎంపీపీ మబూ సాబ్. తనకల్లు మార్కెట్ వైస్ చైర్మన్ నల్లబోతుల అశ్వర్థ నాయుడు.. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జక్కా లక్ష్మీనారాయణ, యువ నాయకులు సతీష్ చౌదరి. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప. సచివాలయం సిబ్బంది కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో రైస్ పుల్లింగ్ పేరుతో బురిడీ కొట్టించే వైసిపి నేత డికె.బాబు

కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



డికె బాబు

బియ్యపు గింజలను ఆకర్షించే పాత్ర అరుదైనది, మహిమలు కలది, ఇది ఇంట్లో ఉంటే అపారమైన సంపద వస్తుంది, రాజకీయ నాయకులైతే అనేక ఉన్నత పదవులు పొందుతారు, వ్యాపారస్తులైతే కోట్ల రూపాయలు సంపాదిస్తారంటే రైస్ పుల్లింగ్ పేరుతో మోసం చేసిన కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం వైసిపి కన్వీనర్ డికె బాబును కదిరి రూరల్ పోలీసులు దుపులోకి తీసుకున్నారు. రైస్ పుల్లింగ్ పేరుతో భారీగా మోసాలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై కదిరిరూరల్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. డికె.బాబు ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్రాలకు చెందిన ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. రైస్ పుల్లింగ్‌లో భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి కోట్ల రూపాయలు కాజేసినట్లు విమర్శలు ఉన్నాయి. కడపకు చెందిన ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.30 లక్షలు తీసుకుని ఎలాంటి ఫలితం చూపకపోవడంతో అతని చేతిలో మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధజతుని ఫిర్యాదు ఆధారంగా కదిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపడితే పెద్ద ఎత్తున బాధితులు బయటికి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీసులు అంటున్నారు. రైస్ పుల్లింగ్ పేరుతో జరుగుతున్న మోసాలపై ఇప్పటికే డికె బాబుపై కేసులు నమోదయ్యాయి. పోలీసులు డికె బాబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా సమాచారం.

## రైలుకిందపడి వృద్ధుడు ఆత్మహత్య

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని చల్లవారిపల్లి – తాడిపత్రి రైల్వేస్టేషన్ల మధ్య శనివారం 60 నుండి 65 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వృద్ధుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ రైలు వెళుతుండగా వృద్ధుడు రైలుకు అడ్డుగా దూరి ఆత్మహత్యకు పాల్పడినట్లు లోకో పైలెట్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతుని చొక్కా లేబుల్ మీద సతీష్ టైలర్స్ అని వుందని అలాగే మృతుని మొలతాడుకు ఇంటితాళం వున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

